# పాపుల నాశనం

## ( The Destruction of the Lost)

**పాఠ్యోద్దేశము:** దేవుని రాజ్యాన్ని స్వతంత్రించుకోలేనివారు భౌతికమరణం గుండా పాతాళానికి పాతాళంలోనుండి తీర్పులోనికీ, తీర్పులోనుండి నరకంలోనికీ వెళ్లేంతవరకూ వారిగమనం యొక్క ఆచూకీ తీయటానికి మరియు ఈ సంఘటనల్నింటి లోను వారి స్థితిని సరిగా గ్రహించుకొనుట ఎట్లో చూపుట.

### ఉపోద్ఘాతము

> *మీకు బుద్ధి చెప్పుచున్నవానిని నిరాకరింపకుండునట్లు చూచుకొనుడి. వారు భూమి మీద నుండి బుద్ధి చెప్పిన వానిని నిరాకరించినప్పుడు తప్పించుకొనకపోయిన యెడల, పరలోకము నుండి బుద్ధి చెప్పుచున్న వానిని విసర్జించు మనము తప్పించు కొనకపోవుట మరి నిశ్చయముగదా. అప్పుడాయన శబ్దము భూమిని చలింప చేసెను గాని యిప్పుడు, - నేనింకొకసారి భూమిని మాత్రమేకాక ఆకాశమును కూడ కంపింపచేతును, అని మాట యిచ్చియున్నాడు. ఇంకొకసారి అను మాట చలింపచేయబడనివి నిలుకడగా ఉండు నిమిత్తము అవి సృష్టింపబడినవన్నట్టు చలింపచేయబడినవి బత్తిగా తీసివేయ బడునని అర్థమిచ్చుచున్నది. అందువలన మనము నిశ్చలమైన రాజ్యమును పొంది, దైవ కృప కలిగియుందము. ఆ కృప కలిగి వినయ భయభక్తులతో దేవునికి ప్రీతికరమైన సేవచేయుదము, ఏలయనగా మన దేవుడు దహించు అగ్నియైయున్నాడు.* హెబ్రీ.12:25-29

చిన్న పిల్లలకును, విశ్వాసులైన క్రైస్తవులకును భౌతికమరణముగాని, యేసు రెండవ రాకడగాని ఒక గొప్ప ఆశీర్వాదకరముగ ఎట్లుండునో మనము చూచియుంటిమి. తీర్పు దినము మనకు బహుమానములిచ్చు గొప్ప దినముగా నుండును. మరియు నిత్యత్వములో మన భవిష్యత్తు మనము ఊహించ గలిగిన దానికంటే ఆశ్చర్యకరముగ వుండును. ఏలయనగా చలింపబడని దేవుని రాజ్యములో దేవుని కుమారులుగ వారసత్వము కలిగియుందము, రాబోవు పాఠములో ఆ గొప్ప ఆశీర్వాద ములను మనము పరిశోధన చేయుదము. కాని ఈ పాఠములో దేవుని తమ తండ్రిగా అంగీకరించుటకు తిరస్కరించిన వారి విషయములోను, ఆయన కుమారులుగా వుందుమని చేసిన ప్రతిజ్ఞకు నమ్మకముగా వుండనివారి విషయములో " మన దేవుడు ఎట్లు దహించు అగ్నియైయున్నాడు" అని చూపెదము. తీర్పు వరకు మనుష్యులను మరియు ఇతర వ్యక్తులను దేవుడుంచు పాతాళమును గూర్చి చదువుకొందుము. ఆ మీదట నశించుపోవువారి అంతిమస్థలమైన "గెహెన్నా." ఎందుకంత భయంకరమో తెలుపు అంశములను గూర్చి చదువు కొందుము.

### పాఠము

రెండు భాగములుగా విభజింప సాధ్యమైనదియు పాతాళము అని పిలువ బడు నదియునగు ఒక స్థలము గలదని ధనవంతుడు -లాజరు అను వారిని గూర్చిన యేసు కథ నుండి మనము నేర్చుకొంటిమి లాజరు పాతాళములోవుండెనని యేసు చెప్పనట్లు మనము గుర్తించియుంటిమి (లూకా. 16:19-28). పాతాళము అను అదే స్థలము కొరకైన సంకేతముగ పాత నిబంధన వ్రాసిన వారు "షియోల్" అను హెబ్రీ పదము వాడిరి. ఈ క్రింది లేఖనములను బట్టి అది పరలోకము నుండి వేరు చేయబడినదనియు చని పోయిన వారినందరిని అది చేర్చుకొనినదనియు గ్రహించగలము.

> *నేను ఆకాశమునకెక్కినను నీవు అక్కడను ఉన్నావు నేను పాతాళమందు పండు కొనినను నీవు అక్కడను ఉన్నావు.* కీర్తనలు 139:8

> *అందుచేతనే పాతాళము గొప్ప ఆశ పెట్టుకొని అపరిమితముగా తన నోరు తెరుచు చున్నది వారిలో ఘనులును సామాన్యులును ఘోషచేయువారును హర్షించు వారును పడిపోవుదురు.యెషయా 5:14*

యేసు ఆత్మ పాతాళములో విడువబడదని దావీదు ప్రవచించియుండిన వాస్తవ మును వినాయించి షియోలుకు సంబంధించినదంతయు చెడ్డదేనని మనము నమ్ము టకు నడిపింపబడు చున్నాము (కీర్తనలు 16:10; అపొ.కార్య. 2:27). ధనవంతుడు ఎక్కడ బాధపడుచున్నాడో అక్కడికి యేసు వెళ్లియుండలేదని మనము నమ్మగలము. కావున పాతాళములో తప్పక ఒక విభజన వుండును. "ఎవడు పాతాళమునకు దిగును? *అనగా క్రీస్తును మృతులలో నుండి తెచ్చుటకు*" అని అపొస్తలుడైన పౌలు చెప్పియున్న దానిని బట్టి పాతాళము, "బిలము" ఒకే స్థలమని మనకు తెలియును (రోమా. 10:7).

తమ్మును పాతాళములోనికి పంపవద్దని యేసు వెళ్లగొట్టిన సేన అను దయ్యములుఆయనను వేడుకొనెను (లూకా 8:31). "ABUSSOS"అను గ్రీకు పదమునుండి ఎబిస్ అను పదము తర్జుమా చేయబడినది మరియు దాని అర్థము ఏమనగా "అగాధము" కావున అది యొక అంచు, దరిలేని గొయ్యి. ఏడవ ముద్ర విప్ప బడునపుడు ఐదవ దూత బూర వూదెను మరియు పాతాళము యొక్కయు, అగాధము యొక్కయు తాళపు చెవి గల ఒక నక్షత్రము ఆకాశమునుండి భూమిపై పడెను. ఈ అగాధమును తెరుచుటకు తాళపుచెవి ఉపయోగింపబడినపుడు. మిడతలు దానిలో నుండి వచ్చును. "*పాతాళపు దూత వాటిపైన రాజుగా ఉన్నాడు. హెబ్రీ భాషలో వానికి అబద్దోనని పేరు. గ్రీసుదేశపు భాషలో వానిపేరు అపొల్లుయోను*" అని ప్రకటింపబడినది (ప్రకటన. 9:1-13). అబద్దోను అనగా నాశనకరమైన స్థలము అని అర్థము. అపొల్లుయోను అనగా నాశనముచేయువాడు అని అర్థము. "*జలముల క్రిందను వాటి నివాసుల క్రిందను వుండు ప్రేతలు విలవిలలాడుదురు.*

ఆయన దృష్టికి పాతాళము తెరువబడియున్నది. నాశనకూపము బట్టబయలుగావున్నదని" యోబు చెప్పెను (యోబు 26:5,6). అగాధములోని దుష్ట స్థలమందు ఉండు ఇతరులను గూర్చి చెప్పు ఈ క్రింది లేఖనము దయచేసి ఆలోచించుము.

> *నీవు చూచిన ఆ మృగము ఉండెను గాని యిప్పుడు లేదు అయితే అది అగాధ జలములోనుండి పైకి వచ్చుటకును నాశనమునకు పోవుటకును సిద్ధముగా ఉన్నది. భూనివాసులలో జగదుత్పత్తి మొదలుకొని జీవగ్రంథమందు ఎవరి పేరు వ్రాయబడ లేదో వారు, ఆ మృగముండెను గాని యిప్పుడు లేదు అయితే ముందుకు వచ్చునన్న సంగతి తెలిసికొని ఆశ్చర్యపడుదురు. ప్రకటన. 17:8*

> *మరియు పెద్ద సంకెళ్లను చేత పట్టుకొని అగాధము యొక్కతాళపుచెవిగల యొక దేవదూత పరలోకము నుండి దిగివచ్చుట చూచితిని. అతడు ఆదిసర్పమును, అనగా అపవాదియు సాతానును అను ఆ ఘటసర్పమును పట్టుకొని వెయ్యి సంవత్సరములు వానిని బంధించి అగాధములో పడవేసి, ఆ వెయ్యి సంవత్సరములు గడచువరకు ఇక జనములను మోసపరచకుండునట్లు అగాధమును మూసి దానికి ముద్రవేసెను అటుపిమ్మట వాడు కొంచెము కాలము విడిచి పెట్టబడవలెను.*
> *ప్రకటన. 20:1-3*

నాశనకరమగు స్థలమైన అబోద్దనుకును షియోలుకును యోబు సంబంధమును కలుగజేసినందున ధనవంతుడు బాధపడుచున్న, లేక బాధపడియుండిన స్థలములో సాతానును క్రూర మృగమును వుండిరని నిర్ధారించగలరు. అగాధములో యేసుక్రీస్తును సాతానును ఇద్దరిని మనము పెట్టగలిగిన యెడల అగాధము పాతాళము లేక షియోలు అనునది రెండు వేరు వేరు విధములైన భాగములను కలిగియున్నదని మనము నిర్ధా రింపవలసియున్నది. ఐదవ ముద్రలోవున్న హత సాక్షులు మరియు హనోకు (దేవుడ తనిని తీసుకొనిపోయెను) తప్ప చనిపోయిన వారందరును అగాధములోని ఈ రెండు స్థలములలో ఏదో ఒక చోటికి వెళ్లియుందురు (ప్రకటన 6:9-11; ఆది. 5:24; హెబ్రీ. 11:5). యేసు కూడా పాతాళమునకు వెళ్లి యుండెను. కాని ఆయన పాతాళమును చీల్చుకొని బయటకు వచ్చి సమాధిని పాతాళలోకమందలి బిలమును జయించుదుమను క్రైస్తవ నిరీక్షణ ఆయెను (అపొ. కార్య 26:23).

దేవుడు ప్రజలందరికి విశ్రాంతిని తన కృప ద్వారా ఏర్పాటు చేసి యుండెను. అయితే చాలా మంది దానిని పోగొట్టుకొని తమ అవిశ్వాసమువలన కలుగు అవి ధేయతను బట్టి నరకమునకు పోవుదురు (హెబ్రీ. 3:18,19). ఆ "విశ్రాంతి పొందకుండా తప్పిపోవు అవకాశమున్నదని" హెబ్రీ పత్రిక రచయిత క్రైస్తవులమైన మనలను హెచ్చరించుచున్నాడు (హెబ్రీ. 4:1-11). క్రీస్తులోని దేవుని ఆశీర్వాదములను అను భవించు చున్న మనకొరకు "ఫలపరీక్ష" ఒకటి జరుపబడును. ఒకవేళ మనము పరీక్షలో తప్పిన యెడల మన విశ్రాంతిని మనము పోగొట్టుకొందుము. పొలములోని ముండ్ల తుప్పలు గచ్చ పొదలవలె మనము కాల్చ బడుదుము (హెబ్రీ. 6:4-8).

తప్పిపోయిన క్రైస్తవులు మరణించిన వెంటనే చేరు గమ్యమును గూర్చి దేవుని వాక్యములో స్పష్టమైన వివరణ మనకు లేదు. లాజరు అనుభవించుచున్న విశ్రాంతిని వారును అనుభవించుదురని ఆలోచించుట జ్ఞానయుక్తముగా అగుపించదు. అయినను యేసు రెండవ మారు వచ్చునప్పుడు రాజ్యములో నుండి వారు ప్రోగుచేయబడుదురని యేసు బోధించెను. దయచేసి మత్తయి 13:40, 43, 47-50 చదువుము. రాజ్యము లోని దుర్నీతిపరులు అవిధేయులు మరియు అడ్డుబండలు మరణించినప్పుడుగాని, తీర్పు దినమందు గాని దేవుని రాజ్యము నుండి వారు తొలగింపబడిన కారణముచేత ఏడ్చుటయు పండ్లుకొరుకుటయు మనము కనుగొనగలము.

దేవుని రాజ్యమును స్వతంత్రించుకొననీయకుండ యుక్తవయస్కులను ఆపు పాపముల జాబితాను గూర్చి ఈ క్రింది లేఖనములు వివరముగా మాట్లాడును. ఒక అత్యున్నత స్థాయి జీవ నియమములను (ZOE) కలిగిన సమాజము దేవుని రాజ్యమై యున్నందున యిట్టి ప్రజలు ఎందుకు తొలిగింపబడవలయునో మనము అర్థముచేసి కొనగలము. భౌతికముగా వారు మరణించిన పిమ్మట వారు తమ ఉనికిని కలిగి యుండకుండ పోలేదు కావున వారు మరణించిన వెనువెంటనే పాతాళలోకమను చెడ్డ స్థలములో నివాసులవుదురు.

> *అన్యాయస్థులు దేవుని రాజ్యమునకు వారసులు కానేరరని మీకు తెలియదా? మోస పోకుడి జారులైనను విగ్రహారాధకులైనను వ్యభిచారులైనను ఆడంగితనముగల వారైనను పురుష సంయోగులైనను దొంగలైనను లోభులైనను త్రాగుబోతులైనను దూషకులైనను దోచుకొనువారైనను దేవుని రాజ్యమునకు వారసులు కానేరరు. 1 కొరింథీ. 6:9, 10*

> *శరీరకార్యములు స్పష్టమైయున్నవి అవేవనగా, జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి. వీటిని గూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము ఇట్టి వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను. గలతీ. 5:19-21*

బహుశా నూతనముగా జన్మించని వారందరు వారెంత మంచి నైతిక విలువ కలవారైనా దేవుని రాజ్యమునకు చేర్చబడరు (యోహాను 3:3-8). తమ ఆత్మలు వారి దేహమును విడిచి పెట్టుటయను బాధను అనుభవించిన తరువాత వెంటనేపైన చెప్పిన లేఖనములలో వరుసగా వ్రాయబడిన గుణ దోషములు గల నికృష్ట ప్రజ లందరితో పాటు అగ్ని, చీకటి గల పాతాళ లోక పరిధిలోనికి పోవుదురు. అపవాది,అబద్ధ ప్రవక్త, కౄరమృగము, అశరీరులైన దయ్యములు, మానవులందరిలో అపఖ్యాతి పాలైన నేరస్తులు మొదలగు వారితో పాతాళములోని ఒకభాగంలో వారు పాలుపొందుచున్నట్లు తమ్మును తాము కనుగొనగలరు.

అందుండు ప్రతి మనష్యుడును, ప్రతిజీవియు అత్యధికముగా దుఃఖింతురు. ఏలయనగా వారి అవసరతలో ఏ ఒక్కటియు సంతృప్తి పరచబడదు. అలాగుననే ఆ స్థలములో సంతృప్తిపరచ బడునను నిరీక్షణ వారు కలిగియుండరు. "దుష్కార్యము చేయు ప్రతి మనుష్యుని ఆత్మకు, శ్రమయు వేదనయు కలుగును" (రోమా. 2:8). వీరు వేదనలో నుందురు. అదే సమయమందు వారు తమ పరిసరములను గూర్చియు, గత జీవితమును గూర్చియు, చనిపోయిన తరువాత తమతో కలువబోవు తమ కుటుం బములను గూర్చియునైన జ్ఞాపకముతోనే వారుందురు. వారికొరకు రాబోవుచున్న తీర్పు మరియు దేవుని నుండి వారి అంతిమ ఎడబాటును గూర్చిన వారెరుగుదురు. ఎందుకంటె, ప్రపంచములో బైబిలు బహుగా ప్రింటుచేయబడిన పుస్తకము. ఏలయనగా తీర్పుదినమును గూర్చియు గెహన్నా యని పిలువబడు స్థలమునుగూర్చియు, తెలుసు కొనగలిగినంతగా వారు భూమిమీద నుండగా దేవుని వాక్యము వారికి ప్రత్యక్ష పరచ బడెను. బహుశా సంఘ ప్రజలు బైబిలు విద్యార్థులును ఏడ్చుచు, పండ్లు కొరుకుచు నుండు సమూహమై యుందురు. ఏలయనగా, యేసు తిరిగి వచ్చునప్పుడు వారికేమి సంభవించునో వారు బాగుగా ఎరుగుదురు. యేసు చెప్పిన ఈ క్రింది హెచ్చరికలను వారు జ్ఞాపకము చేసుకొందురు.

*నీ కన్ను నిన్ను అభ్యంతరపరచినయెడల దాని తీసిపారవేయుము రెండు కన్నులు కలిగి నరకములో పడవేయ బడుటకంటె ఒంటి కన్ను గలవాడవై దేవుని రాజ్యము లో ప్రవేశించుట మేలు. నరకమున వారి పురుగు చావదు అగ్ని ఆరదు. మార్కు 9:47, 48*

*మరియు ఆత్మను చంపనేరక దేహమునే చంపువారికి భయపడకుడి గాని, ఆత్మను దేహమునుకూడ నరకములో నశింపజేయగలవానికి మిక్కిలి భయపడుడి. మత్తయి 10:28*

పైనచెప్పుకొనిన లేఖనములలో నరకము అను మాట గెహన్నా అను గ్రీకు పదము నుండి తర్జుమా చేయబడినది. మనము కనుగొనినట్లు గెహన్నలో ఆదరణ కరమై నట్టిదియు, విశ్రాంతి నిచ్చునట్టిదియునైన స్థలము వుండబోదని అగుపించుచున్నది. యేసు దీనిని నిత్యమైన ఆరని అగ్నిగల స్థలముగా చూపి "నరకమున వారి పురుగు చావదు, అగ్ని ఆరదు" మత్తయి 5:22, 28:9 మార్కు 9:43-48, అని చెప్పెను.

యేసు ప్రత్యక్షమైనప్పుడు చెడు కార్యములు చేసిన వారంతా తీర్పు పునరుత్థాన మున మృతులలో నుండి లేతురు. ప్రతివ్యక్తి తనను గూర్చి తాను లెక్క అప్పగించును. వారు చేసిన నేరమేమో వారికి చెప్పబడును (2 కొరింథీ. 5:10; కొలొస్స. 3:25 మత్తయి 25:41-45). చివరిగా పాపులందరు ప్రభువుగా యేసు యెదుట వంగి దేవుని స్తుతిం చుదురు. అప్పుడాయన నిత్యాగ్ని లోనికి పోవుడని వారికి చెప్పును.

*నాతోడు , ప్రతిమోకాలును నా యెదుట వంగును. రోమా. 14:11*

*అప్పుడాయన యెడమవైపున ఉండువారిని చూచి శపింపబడిన వారలారా, నన్ను విడిచి అపవాదికిని వాని దూతలకును సిద్ధపరచబడిన నిత్యాగ్నిలోనికి పోవుడి. మత్తయి 25:41*

*"అయితే సత్యమునకు లోబడక దుర్నీతికి లోబడువారందరి మీదికి దేవుని ఉగ్రతయు, రౌద్రమును వచ్చును. దుష్కార్యముచేయు ప్రతి మనుష్యుని ఆత్మకు. మొదట యూదునికి, గ్రీసు దేశస్థునికి కూడా శ్రమయు వేదనయు కలుగును"* అని అపొస్తలుడైన పౌలు చెప్పెను రోమా 2:8,9. ORGE - **ఓర్గే** అను గ్రీకు పదము ఉగ్రతయని తర్జుమా చేయబడినది. దాని అర్థమేమనగా నిలిచియుండు కోపము. రౌద్రము అనుమాట THUMOS -**తూమోస్** అను గ్రీకు పదమునుండి తర్జుమా చేయబడినది. దాని అర్థమేమనగా మండుచున్న కోపము. కావున, నిలిచియుండిన లేక సమకూర్చబడిన దేవుని కోపము మండుచున్న ఆయన కోపముతో పాటు తీర్పులో బయలుపరచబడును. "దుష్కార్యము చేయు ప్రతిమనుష్యుని ఆత్మకు మొదట యూదునికి గ్రీసు దేశస్థునికి కూడా శ్రమయు (ఒత్తిడి) వేదనయు (బాధ) కలుగును" అనునది ఓడిపోయిన వారికి లభించు ఫలితము. *"మరియు సమాధులలో నిద్రించు అనేకులు మేలుకొనెదరు కొందరు నిత్య జీవము అనుభవించుటకును, కొందరు నింద పాలగుటకును నిత్యముగా హేయుల గుటకును మేలుకొందురు"* అని దానియేలు చెప్పెను (దానియేలు 12:2). తీర్పు కొరకై తప్పిపోయిన వారికి ఎట్టి శరీరము దేవుడిచ్చునో అను దానిని గూర్చిన సమాచారమును ఆయన మనకు అను గ్రహించలేదు. బహుశా ఏవిధము గాను వారు వస్త్రములు ధరించుకొనిన వారుగా వుండరు. అది అసహ్యముగా నుండునని మనమెరుగుదుము. ఏలయనగా "మనము దిగంబరులము కాక వస్త్రము ధరించుకొనినవారముగ కనబడుదుమని" పౌలు చెప్పినాడు (2 కొరింథీ. 5:2).

ప్రకటన. 20:11-15 లో అంత్య తీర్పును గూర్చిన ప్రత్యక్షతను యోహాను మన కిచ్చెను. ఒక గొప్ప ధవళ సింహాసనము యెదుట సమస్త జనులు నిలిచి యుండుట మనము చూతుము. రెండు వేరు వేరు గ్రంథములను బట్టి తీర్పు జరిగినది. ఒక గ్రంథము మన క్రియలను గూర్చి రికార్డును కలిగియున్నది. మరియొక గ్రంథము, అందులో మనపేరులు వున్నను లేకపోయినను అది "జీవ గ్రంథము" ఈ రెండవ గ్రంథము మనము మన జీవితములను ఎట్లు జీవించి యుండవలసియుండినదో బయలుపరచును మరియు మొదటి గ్రంథము మనము నిజముగా ఎట్లు జీవించి యుంటిమో చూపును. యేసు రక్తమునందలి మన విశ్వాసముతో పాటు మారుమనస్సు పొందుచున్న మన వైఖరి దేవుని మనస్సులోనుండి మన చెడు క్రియలను తుడిచి వేసినదని మనమానందింతుము (హెబ్రీ. 8:12). వెనుకకు తిరిగి పోయిన క్రైస్తవులును అదే స్థితిలో మరణించిన వారికిని శ్రమ (2 పేతురు 2:20-22). యేసు రక్తమును వినియోగించుకొనిన యుక్తవయస్కులను గూర్చిన ప్రతీసంగతీ గ్రంథములలో వరుసగ వ్రాయబడియుండును "ఎవని

పేరైనను జీవ గ్రంథమందు వ్రాయబడినట్టు కనబడని యెడల వాడు అగ్నిగుండములో పడవేయబడును" అని యోహాను దర్శనము చూచినవాడై చెప్పెను (ప్రకటన. 20:15). మరణమును మృతుల లోకమును ఈ స్థలములో పడవేయబడెను. ఈ అగ్నిగుండమే రెండవ మరణము. "జయించువాడు రెండవ మరణము వలన ఏమాత్రమును హాని చేయబడడని" యేసు క్రైస్తవులకు వాగ్దానము చేసెను. ఈ అగ్నిగుండమును యేసు గెహెన్నా అని పిలిచిన స్థలమునే బాగుగా తెలుపుచున్నది. యేసు ఈ క్రింది హెచ్చరికను యిచ్చెను.

*ఎవనికి మీరు భయపడవలెనో మీకు తెలియజేయుదును చంపిన తరువాత నరకములో పడద్రోయ శక్తిగలవానికి భయపడుడి, ఆయనకే భయపడుడని మీతో చెప్పుచున్నాను. లూకా 12:5*

యేసు రెండవమారు వచ్చినప్పుడు ఈ క్రింది లోకములో ప్రస్తావించబడిన వారును భవిష్యత్ వాసులు అయిన వారును "అగ్ని గంధకములు గల గుండములోపడ ద్రోయబడుదురు." మొదటి ముగ్గురు అనగా అపవాది, కౄరమృగము, అబద్ధప్రవక్త ఏ జనాంగమునైనను నాశనము చేయుటకు సరిపోవుదురు. అయితే మిగిలిన అస హ్యాలు కూడా ప్రవేశించునట్లు బలవంతము చేయుదురు.

*వారిని మోసపరచిన అపవాది అగ్ని గంధకములుగల గుండములో పడవేయబడెను. అచ్చట ఆ క్రూరమృగమును అబద్ధ ప్రవక్తయు ఉన్నారు వారు యుగయుగములు రాత్రింబగళ్లు బాధింపబడుదురు. ప్రకటన . 20:10*

పాతాళ లోకమందలి కటిక చీకటిగల బిలములలోనికి త్రోయబడి తీర్పుకు కావలిలో వుంచబడుటకు అప్పగింపబడిన దేవదూతల సమూహము ఒకటి కలదని పేతురు చెప్పెను (2 పేతురు 2:4). "మరియు తమ ప్రధానత్వమును నిలుపుకొనక, తమ నివాస స్థలమును విడిచిన దేవదూతలను, మహాదినమున జరుగు తీర్పువరకు కటిక చీకటిలో నిత్య పాశములతో ఆయన బంధించి భద్రము చేసెను" అని యుదా చెప్పినప్పుడు తప్పిపోయిన దేవదూతలను గూర్చి ఆయన వ్యాఖ్యానించెను (యుదా6). ఈ సందర్భములో "కటిక చీకటిలో నిత్య పాశములో" బంధింపబడిన దేవదూతలను గూర్చి వాడిన "నరకము" అనే పదం TARTAROO -టర్టరూ, అనే గ్రీకు పదం నుండి తర్జుమా చేయబడింది. ఇది ప్రస్తుతము ఈ దేవదూతలు బంధింపబడిన చీకటి బిలమును సూచించుచున్నది.

తీర్పు అనంతరము ఈ దేవదూతలును, ఎప్పుడైనను నివసించియుండిన కౄరులైన పాపులును గెహెన్నాలో తమకు నిత్యముగా మకామును స్వీకరించుదురు. నరకమున్నదని నమ్మనివారును, స్వనీతిపరులతో సహా అందే వుందురు, గెహెన్నా వాసులెవరైనను వారి చిరునామాలో మార్పులు వుండవు. ఒక సమాజము యొక్క మానసిక ఆరోగ్యము దాని నివాసుల ద్వారా అధికముగా ప్రభావితము చేయబడును గాన, ఎంత కష్టమైనను ఏది ఏమైనప్పటికిని గెహెన్నా అను ప్రదేశమును ఎందుకు తప్పించుకొనవలసినదో మనము అర్థం చేసికొనగలము.

ఈ మానవులందరు మహిమా న్వితులైన తన కుమారులుగా నుండునట్లు దేవుడు కోరెనని మనము జ్ఞాపకము చేసి కొంటిమి మరియు ఆ మహిమ కొరకైన అవసరతను ఆయన వారిలో నుంచెను. నర కములో నున్నవారికి ఆ సహజ అవసరత ఎప్పుడైనను సంతృప్తి పరచబడునను నిరీక్షణ లేదు. లేక వారి ఇతర అవసరతలు సంతృప్తిపరచబడునను అవకాశములేదు. నరక మున్నదన్న వాస్తవాన్ని తేలికపరుచుటకు కొందరు తమ స్నేహితులు నరకములో వుందురనియు, తామును చనిపోయిన తరువాత నరకములోనికి పోదుమనియు కొందరు అప్పుడప్పుడు చెప్పుచుండుట మనము వినుచుందుము. సంతృప్తిపరచుకున్న నిరీక్షణగల ఏకైక సహజ కోరిక సాంఘీక అంగీకారమే అయినప్పుడు మరణస్థాయి ఉనికిలో ఎవరైనను స్నేహపూర్వకముగా వుందురనుకొనుట సందేహాస్పదమే.

నరకమును ఒక చెడ్డ ప్రదేశముగా చేయు మరి యొక ప్రభావమేమనగా అక్కడ దేవుని ఉనికి లేకపోవుటయే (2 థెస్స. 1:9). ఈ భూమిని నివాస యోగ్యమైన స్థల ముగా చేయుటకు, ఋతువులను క్రమముగా అనుగ్రహించు ఆ దేవుని కాపుదలను, క్రైస్తవుల ద్వారా తన నీతిని వృద్ధి చేయు ఆయన ప్రభావములను భక్తిహీనులు అర్థము చేసికొనలేరు. భౌతిక సంపాదన కొరకు అతిగా పిచ్చెక్కిన లోకములో నేడు మన ప్రభువును రక్షకుడైన యేసుక్రీస్తు అడిగిన ఈ క్రింది ప్రశ్నను క్రైస్తవులుగా మనము ధ్యానింపవలెను.

*ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొంటే అతనికేమి ప్రయోజనము? ఒక మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగా నేమి యియ్యగలడు? మత్తయి 16:26*

నరకములో నివాసులు కాబోవు వారిలో అనేకులు సాధారణముగా ఈ పాఠమును చదివి యుండక పోవచ్చును. కావున క్రైస్తవులమైన మనము దీనిని చదువుకొనిన తరువాత దేవుడు వారిని ప్రేమించునట్లు మనమును ప్రేమించనంత వరకు ఈ పాఠము వారికి అంతవిలువగా నుండదు. గెహెన్న అను స్థలము గలదని మనము నమ్మిన యెడల నిశ్చయముగా నశించిన లోకమునకు యేసుక్రీస్తు సువార్తను బోధింప మనము బలవంతము చేయబడుదుము. ఒకరి ఇల్లు కాలిపోవుట మనము చూచి నట్లయితే తప్పకుండా వారిని హెచ్చరిస్తాము. గాని వారికి ఒక్కమాటైనను చెప్పకుండా వారు నరకాగ్నికి పోవాలని ఎలా కోరుకుంటున్నాము? పరిస్థితి యిదే అయితే వాస్తవానికి మనము అక్షరార్థముగా "నరకమున్నదని" నమ్ముటలేదు. లోకమునకు ప్రకటించుటకు బలవంత పెట్టబడని యెడల కనీసము యాకోబు హెచ్చరికను మనము తీసుకొనగలిగి సమస్యలోనున్న ఒక సహోదరుని దర్శింతుము.

*నా సహోదరులారా, మీలో ఎవడైనను సత్యము నుండి తొలగి పోయినప్పుడు, మరియొకడు అతనిని సత్యమునకు మళ్లించిన యెడల పాపిని వాని తప్పు మార్గము నుండి మళ్లించువాడు మరణము నుండి యొక ఆత్మను రక్షించి అనేక పాపములను కప్పివేయునని తాను తెలిసికొనవలెను.*

*యాకోబు 5:19,20*

## చర్చ కోసం ప్రశ్నలు

1. షియోలు అనునది కనీసము రెండుభాగములుగ విభాగింపబడినదని మనకెట్లు తెలియును?
2. అగాధము అనునది షియోలుకును (పాతాళము),హెడెస్సుకును(పాతాళము) ఎట్లు చెందును?
3. అగాధవాసులైన కొందరు ఎవరు?
4. చనిపోయిన తరువాత మనుష్యులందరు ఎక్కడికి వెళ్లుదురు?
5. దేవుడు అనుగ్రహించియుండిన విశ్రాంతిని ఎందుకు చాలా మంది పొందలేక పోదురు?
6. తప్పిపోయిన క్రైస్తవులు తమ మరణము తరువాత వెంటనే ఎచటికి పోవుదురు అని నీవు అనుకొందువు?
7. దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనలేని వారి గుణ దోషములు కొన్ని ఏవి?
8. క్రైస్తవులు కాని మంచినైతిక జీవితము గల ప్రజలు మరణించిన వెంటనే ఎచటికి పోవుదురు?
9. మృతులలోకములో చెడుభాగమందున్న వారు ఎందుకు నిరుత్సాహముగా వుందురు?
10. హెడెస్సుకు, గెహెన్నాకు గల భేదమేమిటి?
11. యుక్త వయస్కులైన క్రైస్తవేతరుల తీర్పు యొక్క ఉద్దేశ్యమేమిటి?
12. తీర్పులో తప్పిపోయినవారికి ఏమి సంభవించును?
13. మన తీర్పును గూర్చిన యోహాను ప్రత్యక్షతలోని రెండు గ్రంథములు ఏమేమి కలిగి యుండును?
14. రెండవ మరణమనగా నేమి?
15. అగ్నిగుండము, నరకము ఏ విధముగా ఒకేచోటు?
16. యేసు వచ్చునప్పుడు అగ్ని గుండములోనికి పడద్రోయబడు ముగ్గురు వ్యక్తులెవరు?
17. తీర్పు కొరకు భద్రముచేయబడిన దేవదూతల సమూహము ఈ సమయములో ఎచటనున్నారు?
18. తీర్పు ముగిసిన తరువాత నుండు గెహెన్నావాసుల జాబిత వ్రాయుము?
19. ఎందువలన గెహెన్నా ఒకచెడ్డ ప్రదేశము?
20. మత్తయి 16:26లో యేసు అడిగిన ప్రశ్నను క్రైస్తవులుగ మనమెందుకు ధ్యానించవలెను?